# బ్యాంకాక్ లో జరిగిన భారత మరియు పాకిస్తాన్ జాతీయ భద్రత సలహాదారుల సమావేశముపై సంయుక్త ప్రెస్ ప్రకటన

డిసెంబర్ 6, 2015

ప్యారిస్ లో జరిగిన భారత్ మరియు పాకిస్తాన్ ప్రధాన మంత్రుల సమావేశానికి కొనసాగింపుగా, రెండు దేశాల జాతీయ భద్రత సలహాదారులు, వారి విదేశాంగ కార్యదర్శులతో కూడి, ఈ రోజు బ్యాంకాక్ లో సమావేశమయ్యారు.

చర్చలు నిర్మాణాత్మక, సుహృద్భావ మరియు దాపరికం లేని వాతావరణములో జరిగాయి.

శాంతియుతమైన, స్థిరమైన మరియు సంపన్న దక్షిణ ఆసియా కాంక్షిస్తున్న ఇద్దరు నేతల ఆశయం వారికి నేతృత్వాన్ని అందించింది.

శాంతి మరియు భద్రత, తీవ్రవాదం, జమ్ము మరియు కాశ్మీర్, LoC దగ్గర ప్రశాంతత వంటి ఇతర అంశాలు చర్చలలో చోటు చేసుకున్నాయి.

ఈ నిర్మాణాత్మక చర్చలను ముందుకు తీసుకువెళ్లాలని అంగీకరించడం జరిగింది.

బ్యాంకాక్
డిసెంబర్ 6, 2015